విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 16, నవంబరు 2025

అడవి పందిని వేటాడిని నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్: మండలంలోని ఈర్నపాడు గ్రామంలో40 రోజుల కిందట అడవి పందిని వేటాడి పారిపోయిన ముద్దాయిలు కల్లూరి వెంకటరమణ, శ్రీనివాసులు, కలాడి ఈశ్వర య్యలను శనివారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసర్ మాట్లాడుతూ వన్యప్రాణాలను వేటాడిన వాటి మాంసము కొనడం, అమ్మడం చేసిన వారికి ఏడేళ్ల జైలు శిక్ష, జరి మాను విధించబడుతుందన్నారు. ప్రజలందరూ వన్యప్రాణాలు జోలికి వెళ్లకూడదని ఫారెస్ట్ అధికారులు అన్నారు.

ప్రైవేటీకరణతో పేదలకు భారం : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చాగలమర్రి: పేదలకు ఉచిత వైద్యం అందించాలని లక్ష్యంతో పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యా అవకాశాలు కల్పిం చాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని భావించడం వల్ల పేదలకు భారం పడుతుం దని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి పేర్కొన్నారు శనిరారం చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే గంగుల కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎస్ఈసీ సభ్యులు షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, చక్రం షబ్బీర్, గణేష్‌రెడ్డి, వెంకటరమణ, వైస్ ఎంపీపీ రఫి, ఖాదర్ బాష, పెయింటర్ షరీఫ్, ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి,ఫయాజ్,సర్పంచులు దస్తగిరిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాలీశ్వరరెడ్డి, గేట్ల మాబు, ఉపసర్పంచ్ సోహెల్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షబ్బీర్, టోపి బాష, దామోదర్, శ్రీను, బ్రాందీన్, పెయింటర్ రఫి తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ముద్దాయికి రిమాండ్

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక పోక్సో కేసులో ముద్దాయిగా ఉండి కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న రాజ్ కుమార్‌కు కర్నూలు పోక్సో కోర్టు రిమాండ్ విధిస్తూ తీర్పు వెల్లడించింది. చాగలమర్రికి చెందిన బొంతల రాజ్ కుమార్ ఫోక్సో యాక్ట్ కేసులో కర్నూలు పోక్సో కోర్టు వాయిదాలకు రాకుండా తప్పించుకుని తిరుగుతుండడంతో కర్నూలు పోక్సో కోర్టు నాన్ బెయిలబుల్ వారింటి జారీ చేసింది. దీంతో కోర్టు ఆదేశాల మేరకు ముద్దాయి బొంతల రాజకుమార్‌ను కోయిలకుంట్ల పోలీసులు అదుపులోకి అతని మీద నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయినందున కోయిలకుంట్ల ఎస్సై మల్లికార్జున రెడ్డి తన సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాగన్న, చాంద్ బాషలు నిందితుని అరెస్ట్ చేసి పోక్సో కోర్ట్, కర్నూలు నందు హాజరుపరచారు. ముద్దాయి బొంతల రాజ్ కుమార్ కు కోర్టు రిమాండ్ విధించింది.

ప్యాపిలీలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - ప్యాపిలి: పట్టణంలో సోమవారం వాసవీ కన్యకా పర మేశ్వరి దేవస్థానంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహ కులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డోన్ వాణి మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరానికి జనరల్ ఫిజీషియన్, చిన్న పిల్లల డాక్టర్ హాజరవుతారని తెలిపారు. అన్ని టెస్టు లు ఉచితంగా నిర్వహించడంతో పాటు మందులు ఉచితంగా ఇవ్వబడు నని తెలిపారు. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని దాసరి పేటకు చెందిన యువ కుడు గణేష్ (26) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరు కొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

ప్రపంచ ఛాంపియన్లుగా నిలిచిన శ్రీ ధాత్రి స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని పెండేగంటి నగర్‌లోని శ్రీ చైతన్య మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న శ్రీ ధాత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు (నాసా) నేషనల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొని గత కొన్ని సంవత్సరాలుగా అనేక విజయాలు సాధించి ప్రపంచ ఛాంపియన్లుగా మన పాఠశాలకు చెందిన విద్యార్థులు నిలి చారని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటీఎం సురేష్ , ఆర్ఐ చౌదరి తెలి పారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులు ఈ ప్రాజెక్టులను ప్రద ర్శించడానికి అమెరికాలో జరిగే ఐఏఎస్ డీసీ కు హాజరయ్యే అవకాశం లభించిందని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ తస్లీం మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని సృజనాత్మకత గురించి టీం వర్క్ గురించి తెలియజేశారు. అనంతరం నాసా విద్యార్థులకు నాసా కిట్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం సురేష్, ఆర్ఐ చౌదరి, కోఆర్డినేటర్ గోవింద్, ప్రిన్సిపల్ తస్లీం, డీన్ హరీష్, నాసా ఇంచార్జ్ శివయ్య పాల్గొన్నారు.

గుండం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: కుర్మానం పల్లి గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ గుండం ఆంజనేయ స్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తికమాసం నాలుగో శనివారం సందర్భంగా శ్రీ గుండం ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర రెడ్డి, కొలిమిగుండ్ల సొసైటీ అధ్యక్షులు అంబటి వివేకానంద రెడ్డి తదితరులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామిఆలయ పరిధిలో ఉన్న గుండం నందు భక్తులు, ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. కోరుమానుపల్లి, తోలమడుగు, ఉమ్మాయిపల్లి చింతలాయ పల్లి, అబ్దుల్లాపురం, అంకిరెడ్డిపల్లి, ఇటిక్యాల తాడపత్రి మండలం ఊరు చింతల, తలారి చెరువు తదితర గ్రామాల నుండి భక్తులు ఆలయానికి భారీగా తరలివచ్చారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం గావించారు.

గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలు

విశాలాంధ్ర-పాణ్యం: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే విజ్ఞాన భాండాగారాలని పాణ్యం గ్రంథాలయ అధికారిని భాగ్యలక్ష్మి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం రోజున గ్రంథాలయం యందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి గాయత్రీ స్కూల్, కెఆర్ఆర్ స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు 160 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం వల్ల కలిగే లాభాలను వివరించారు. చిరిగిన చొక్కా అయినా వేసుకో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని శ్రీశ్రీ అన్నారు. విద్యార్థులు నిత్య పఠనం వలన తమ మేదో శక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠకులు, పుస్తక నిక్షిప్త కేంద్రం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి పూజ

విశాలాంధ్ర-అవుకు: శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం కళాశాల ప్రతిష్టా, ద్వారపాలకుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురు స్వాములు వెంకటరమణ నాయక్, టైలర్ సుబ్బయ్య స్వాముల ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, మాలికాపురత్తమ్మ ఆలయాలకు కలశాల ప్రతిష్టా కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా, శాస్త్రక్తంగా నిర్వహించారు. అనంతరము ద్వారా పాలకుల ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రము ఆలయంలో అయ్యప్ప స్వామి పదునెట్టంబడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

తనయుడి చితి మంటలు ఆరకముందే తండ్రి మృతి

విశాలాంధ్ర - శిరివెళ్ల : అనారోగ్యంతో బాధపడుతూ వృద్ధాప్యంలో పోషించాల్సిన తనయుడు కళ్ళముందే మృతి చెంది భార్యా పిల్లలకు, తల్లిదం డ్రులకు శాశ్వతంగా దూరమై మృతి చెందిన సంఘటన మరువక మానసిక వేదనలో తండ్రి సైతం మృతి చెందిన విషాదకర సంఘటన మండలం పరిధిలోని కోట పాడు గ్రామంలో శని వారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన మల్లెల సుబ్బరాయుడు (37) అనే యువకుడు 20 రోజుల క్రితం మృతి చెందగా, ఆ దుఃఖం నుంచి కోలుకోక పొగ కళ్ళ ముందే తన కుమారుడు మృతి చెందిన సంఘటన నుండి బయటపడలేక మానసిక శోభతో ఆత్మస్థైర్యం కోల్పోయి అనారోగ్యం బారిన పడి కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఆయన తండ్రి మల్లెల పెద్ద సుబ్బా రాయుడు (60) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు మల్లెల పెద్ద సుబ్బా రాయుడు కొడుకుకు సుబ్బా రాయుడుకు భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని కుటుంబాన్ని పోషించాల్సిన చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆ ముగ్గురు ఆడపిల్లల యుక్త వయసులోనే భర్తను కోల్పోయిన మృతుడి భార్య రోదనలు మిన్నంటాయి ఈ విషాద సంఘటన చూసిన హృదయం బరువెక్కింది. తనయుడిచ్చితి మంటలు ఆరకముందే తండ్రి సైతం మృత్యువాత పడడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు తనయుడి చితి మంటలు ఆరకముందే తండ్రి సైతం మృత్యువాత పడడం వల్ల గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ఈ విషయం తెలుసు కున్న కోటపాడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శకుంతలమ్మ, కోట పాడు బూత్ ఇంచార్జ్ సుబ్బారావు బాధిత కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలియ చేశారు.

సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల వసతి గృహాల్లో ఉన్న మౌలిక సదుపాయా లపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక, బిసి సంక్షేమాధికారులు చింతా మణి, జగ్గయ్య, డిఇఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ ఎపిసి ప్రేమనాథ్ కుమార్, గురుకులం కోఆర్డినేటర్ శ్రీదేవి, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలను తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వదిలివెళ్తారని, అలాంటి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాసిన 25 వేల మంది విద్యార్థుల్లో 82 శాతంమాత్రమే ఉత్తీర్ణత సాధించారని, మిగతా 18 శాతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో మండలాల వారీగా స్పెషల్ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

మొంథా తుఫాను వల్ల నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొత్తపల్లి : తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి రైతులు అందరిని ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి మండలం సీపీఐ కార్యదర్శి కేతం వెంకట శివుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండలంలో సుమారు 2 వేల ఎకరాలు వరి పంట మంథా తుఫాను వల్ల నష్ట పోవడం జరిగింది అన్నారు. వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి పంట నష్టం నివేదికలు ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం వారు మొక్కజొన్నతోపాటు వరికి మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవా లన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శిగా మోక్తేశ్వర్ రావా, మోక్షేశ్వరుడు అధ్యక్షుడిగా గూడెం చిన్న ఏసేపు, సహాయ కార్య దర్శిగా శివలింగం, శివ గోవిందు, ఆంజనేయులు, అయ్య స్వామి, శివన్నతోపాటు ఏడుగురిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమ లింగం, బాలకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు: నిజమైన శ్రేయస్సు అంటే మోక్షమేనని, మోహాన్ని నశింపచేసుకోవడమే మోక్షమని, వస్తుప్రీతి సుఖాన్ని అందించకపోగా దుఃఖ కారకమవుతుందని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి అన్నారు. శనివారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, పగిద్యాల మండలం, ప్రాతకోటలో వెలసిన శ్రీ మోక్షేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వారు శ్రీమ ద్రామాయణము, మహాభారతం, భగవద్గీత, శ్రీ వేంకటేశ్వర స్వామి అవతార విశేషాల గురించి భక్తులకు వివరించారు. ముగింపు సందర్భంగా భక్తు లందరితో సామూహిక కుంకుమార్చన, గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ పి. శేషమ్మ, విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, నందికొట్కూరు స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మీ, ఆలయకమిటీ సభ్యులు, భజన బృందం సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆ ఇంట్లో ఆనందం.. అంతలోనే విషాదం

విశాలాంధ్ర-అవుకు: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ కొలువు సాధించిన ఆనందంలో ఉండగా అంతలోనే ఆ ఇంటిలో విషాదఛాయలు అలము కున్నాయి. పట్టణానికి చెందిన దారివేముల విజయ్ కుమార్ (44) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. శు క్రవారం రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు కర్నూల్లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. విజయకుమార్ మృతదేహానికి అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నివాళులర్పిం చారు. మృతి చెందిన విజయ కుమార్ గత 15 సంవత్సరాలుగా పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తు న్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా కొలువు సాధించిన విజయ కుమార్ పాణ్యం మండలం నేరవాడ గురుకుల పాఠశాలలో నెల రోజుల క్రితం విధులలో చేరారు. విజయ్ కుమార్ కు భార్య సోనియా ప్రియదర్శిని, ఇద్దరు కుమారులు ఉన్నారు. విజయ్ కుమార్ మృతితో ఆ కుటుంబంలోనే కాదు పట్టణంలోనే విషాదఛాయలు అలుముకున్నాయి.

పలుకూరు గ్రామానికి విద్యార్థి బస్సు నడపాలి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి విద్యార్థి బస్సు నడపాలని ఏఐఎస్ఎఫ్ మండల సెక్రెటరీ చందు కోరారు. ఏపిఎస్ ఆర్టీసి ఆవరణంలో బనగాన పల్లె నుండి పలుకురికి విద్యార్థి బస్ నడపాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బనగానపల్లె డిపో మేనేజర్ వెంకన్నకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ పలుకూరు నుంచి బన గానపల్లె పట్టణానికి విద్యార్థిని, విద్యార్థులు చదువుకోవడానికి ఎక్కువ సంఖ్యలో వస్తున్నారని బస్సు లేక, బస్సు ఎక్కి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందువల్ల ఆర్టీసీ మేనేజర్ పలుకూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రాజేష్, సంతోష్, నవీన్, విజయ్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మంచి భవిష్యత్‌కు బాటలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథా లయం, నంద్యాల నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించగా పుస్తక ప్రియులు, గ్రంథాలయ పాఠకులు, కవులు విచ్చేసి పుస్తకాలను తిలకించారు. ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస, యోగ, స్టాక్ మార్కెట్, ఎకానమీ, రాజకీయ విశ్లేషణ, దేశ నాయకుల జీవిత చరిత్రలు, బాల సాహిత్యం, నవలలు, సాహితీ సంబంధిత, స్పీడ్ మ్యాథ్స్, పజిల్స్, ఇంజనీరింగ్, నర్సింగ్ తదితర పోటీ పరీక్ష పుస్తకాలను, నంద్యాల కవులచే రచించిన పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నంద్యాల ఎంఇఓ శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ పుస్తక పఠనం అనేది మంచి అలవాటని, ప్రపంచంలో అత్యున్నత విజయం సాధించిన ఎందరో మేధావులు పుస్తక ప్రియులేనని తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్థానిక కవులు రచించిన పుస్తకాలను ప్రత్యేక స్టాల్ గా ఏర్పాటుచేసి చూపించడం సంతోషకరమన్నారు. గ్రంథాలయ ఇంచార్జ్ శ్రీధర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో సభ్యులుగా చేరి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. విశ్రాంత గ్రంథాలయాధికారి సుబ్బారావు, విశ్రాంత ఏఎస్ఐ కె.జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, ఎం.అబ్దుల్లా, క్షేత్రసాగర్, పి.ఓబులేసు, చాంద్ పాల్గొన్నారు.

నేడు గ్రామ కమిటీల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : నేడు అనగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు బనగానపల్లె మండలం ఎర్రగుడి గ్రామంలో, సాయంత్రం 5-30 గంటలకు బనగానపల్లె మండలం బీరువోలు గ్రామానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామ కమిటీల సమీక్షా సమావేశానికి హాజరవు తున్నారు. ఆయా గ్రామాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులు తప్పక హాజరు కావలెనని జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

జాబ్ మేళాలో 134 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కె.వి సుబ్బా రెడ్డి కాలేజ్ లో ఎమ్మెల్యే అఖిలప్రియ ఆధ్వర్యంలో 10 కంపెనీలతో నిర్వహిం చిన జాబ్ మేళా విజయ వంతమైంది. ఈ జాబ్ మేళాకు 231మంది హాజరు కాగా 134 మంది యువతి యువకులు ఎంపికయ్యారు. ఎంపికైన యువతీ యువకులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ జాబ్‌కి సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి, ప్రతి ఒక్కరూ మంచిగా జాబ్ చేసుకొని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పుడే కాకుండా ఇంకా రాబోయే రోజుల్లో ఎన్నో మెగా జాబ్ మేళాలు ఆళ్లగడ్డలో నిర్వ హిస్తామని ఆళ్లగడ్డ తాలూకాలో నిరుద్యోగ యువతీ, యువకులు ఎవరూ లేకుం డా చూసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆళ్లగడ్డ తాలూకాకు 5వేల ఉద్యోగాలు తెప్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-అవుకు: ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి అని గ్రంథాలయ అధికారి పి రామదాసు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కూరగాయల సదాశివయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సదాశివయ్య మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని విద్యార్థినీ, విద్యార్థులు అలవాటుగా మార్చుకొని ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదివి ఎంతో మేధాశక్తిని సంపాదించుకోవచ్చు అని అన్నారు. గ్రంథాలయ అధికారి రామదాసు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాల యాలను సందర్శించి మీకు కావాల్సిన పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలన్నారు.

పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు భయపడ కుండా పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని అహో బిలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టడీ అవర్స్ లో ఉన్న పదవ తరగతి విద్యార్థులతో పరీక్షలపై అవగాహన పరీక్షల పట్ల ఉన్న భయం తొలగిపోయేలా సూచనలు చేశారు. ప్రార్థన సమావేశంకు హాజరై సమాజంలో నైతిక విలువలు జీవన విధానం పై చదువు ప్రభావం వంటి విషయాలు తెలియజేశారు. ఎస్ఏ1 పరీక్ష తరగతి గదులు పరిశీలించి విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలు పరిశీలించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము, వ్యక్తిగత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత వంటి అంశాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు అందజేసే రాగిజావను పరిశీలించి స్వయంగా తాగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓ శోభా వివేకవతి, అహోబిలం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ, ఉపాధ్యాయులు ఓబులేసు, శ్రీనివాసులు, నరేంద్ర, ఓబయ్య, వెంకటేశ్వర్లు, రజనీ, వెంకటలక్ష్మి, అమరేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ మృతి బాధాకరం

విశాలాంధ్ర - డోన్ : పట్టణ సీపీఐ సహాయ కార్యదర్శి రామ్మోహన్ తండ్రి రిటర్డ్ టీచర్ నారా యణ ఆకస్మిక మృతి బాధాకర మని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగ నాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి నారాయణ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, పట్టణ కార్యదర్శి మోట రాముడు,బేతంచెర్ల మండల కార్యదర్శి వై. భార్గవ్, సహాయ కార్యదర్శి తిరుమలేష్,చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శిలు అన్వర్, అబ్బాస్, ఆటో యూనియన్ నాయకులు గౌడ్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మిదేవి, మాధవి, వనం లక్ష్మిదేవి, అమృతరెడ్డి, చిగురామెన్ పేట శాఖ సహాయ కార్యదర్శి వై.శేఖర్ ట్రాక్టర్ శ్రీనులు మృతిదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పట్టపగలే చోరీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని కోరుమానుపల్లి గ్రామం లో పట్టపగలే ఇంటి తాళాలు తెరిచి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన మొలక రాజారెడ్డి ఇంటిలో దొంగలు పడి బీరువాలో ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలు, 15 నగదును చోరీ చేశారు. గ్రామం మధ్యలో నివాసం ఉంటున్న రాజారెడ్డి కార్తీక మాసం నాలుగోవ శనివారం సందర్భంగా గ్రామ సమీపంలోని శ్రీ గుండం ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి ఆయన,అతని భార్య శ్రీదేవి, కూతురు వెళ్లారు. ఇదే అదునుగా తీసుకున్న దొంగలు ఇంటి తాళం తెరిచి ఇంటిలోకి వెళ్లారు. తాళం చెవితో బీరువాలను అందు లోని బంగారు, నగదును పట్టుకెళ్ళారు. దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు ఇంటి తలుపులను తెరిచి ఉండడంతో ఇంటి లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై గోపాల్ ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణం బాలాజీ కాంప్లెక్స్ కేశవరెడ్డి స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి ప్రజ్వల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. శనివారం ఉదయం విద్యార్థి తల్లి ప్రవల్లిక స్కూల్‌కు వెళ్ళమని మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. విద్యార్థి ఆత్మహత్య తీరుపై పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తల్లి మందలించడంతోనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేక 10వ తరగతి కావడంతో చదువు ఒత్తిడి వల్ల చేశాడా, మారేమైన కారణాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే యూట్యూబ్లో ఆత్మహత్య ఎలా చేసుకోవాలా అని ఆ విద్యార్థి వెతికి మరీ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు వెల్లడించారు.

ఆర్జీఎం కళాశాలలు సందర్శించిన జర్మనీ ఎల్పిడీజీ సీఈవో

విశాలాంధ్ర-పాణ్యం: ఆర్‌జీఎం ఇంజినీరింగ్ కాలేజీను జర్మనీకి చెందిన ప్రముఖ సంస్థ ఎల్‌పీడీజీ సీఈఓ మిస్టర్ మాథియాస్, ఎల్‌పీడీజీ ఇండియా డైరెక్టర్ మిస్టర్ రంజిత్, ఎల్‌పీడీజీ లో పనిచేస్తున్న డేటా సైంటిస్ట్ కల్యాణ్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు డేటా సైన్స్ ప్రాముఖ్యత, భవిష్యత్ అవకాశాలు, పరిశ్రమల్లో దీని పెరుగుతున్న అవసరం గురించి ప్రేరణాత్మకంగా వివరించారు. ముఖ్యంగా డేటా ఆధారిత నిర్ణయాల ప్రాముఖ్యతపై, అంతర్జాతీయ కంపెనీల్లో డేటా సైన్స్ నైపుణ్యాల కోసం ఉన్న భారీ డిమాండ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మిస్టర్ మాథియాస్ కాలేజీలోని ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెంటర్‌కు సలహాదారుగా పనిచేయడానికి అంగీకరించారు. దీని ద్వారా ఆర్‌జీఎం కాలేజీ స్టార్టప్‌లు,పరిశోధన, ఆవిష్కరణల రంగాలలో మరింత ముంద డుగు వేయనుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జయచంద్ర ప్రసాద్, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ బి.భాస్కర రావు, విభాగ అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వ్యాపార రంగానికి అనుకూల వాతావరణం

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంతోపాటు నియోజవర్గంలో వ్యాపార రంగం ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకరిస్తున్నారని మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి అన్నారు. శనివారం పాత బస్టాండ్ సమీపంలో లక్ష్మి హెూమ్ నీడ్స్‌ను షాప్‌ను షాప్ యజమాని జయరాం రెడ్డి ఆహ్వానం మేరకు బీసీ ఇందిరా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాప్ యజమానులు బిసి ఇందిరా రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్యవి బాగా చైర్మన్ టంగుటూరి సీనయ్య, ఇటిక్యాల శరత్ బాబు, జక్కా శ్రావణ్, మల్లారెడ్డి, ఉపాధ్యాయుడు నాగరాజు, టిఎస్ఆర్ రెడ్డి, హమ్మద్ హుస్సే న్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

రాష్ట్ర పత్తి రైతుల సమ్మేళనం విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర – ఆదోని రూరల్: రాష్ట్ర పత్తి రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభంపై చర్చించి, ఉద్యమాల ద్వారా పరిష్కార మార్గాలు రూపొందించడానికి ఈ నెల 18, 19తేదీలలో ఆదోని నగర నడిబొడ్డున జరుగు పత్తి రైతుల సమ్మేళనాన్ని ఘనవిజయం చేసుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కోరారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో సీపీఐ పట్టణ కార్యదర్శి టి.వీరేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పత్తి రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో ఈ సమ్మేళనం అత్యంత ప్రాముఖ్యమైందన్నారు. పత్తి ధరలు తగ్గిపోవడం, ఎరువులు, కీటకనాశక ఖర్చులు పెరగడం, ప్రభుత్వం హామీ ఇస్తున్న కనీస మద్దతు ధర అందకపోవడం రైతులను కుంగదీస్తున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ఏకదాటి పోరాటం అవసరమని ఆయన తెలిపారు. సమ్మేళనంలో పత్తికి తక్షణ మద్దతు ధర పెంపు, రైతు రుణాల మాఫీ, పంట నష్టాలకు వందశాతం నష్టపరిహారం, ఎరువులు, విత్తనాల సరఫరాలో అవకతవకలపై చర్యలు, రైతు సమస్యలకు ప్రత్యేక నిధుల ఏర్పాటు అంశాలపై తీర్మానాలు ఆమోదించే అవకాశం ఉందని తెలిపారు. పార్టీ విధివిధానాలపై అవగాహన సీపీఐ ఆధ్వర్యంలో రైతు ఉద్యమాలు ఎందుకు అవసరమో, పార్టీ తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాల గురించి అయన వివరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబీ నాగరాజు, పట్టణ కార్యదర్శి వెంకన్న, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, రైతు సంఘం కార్యదర్శి బసాపురం గోపాల్,మండల సహాయ కార్యదర్శి కొత్తూరు గంగన్న, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సత్య నారాయణ, ఎల్లప్ప, కుమారస్వామి, విజయ్, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూ‌ఓ – కర్నూలు : ఈ నెల 30వ తేదీన కడప నగరంలో జరుగు భవన నిర్మాణ సంఘం రాయలసీమ జిల్లాల ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప కోరారు. శనివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సదస్సు గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం కర్నూలు జిల్లా కన్వీనర్ డి.నల్లన్న, కోకన్వీనర్ డిసి రెహమాన్, నగర నాయ కులు కురువ కృష్ణ, ఇర్మియ,రవి, భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకొని ఉన్నారన్నారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ అన్ని రకాల క్లైమ్సులు నిలుపుదల చేస్తూ జీవో ఎంఎస్ 12, 14 తీసుకొచ్చి కార్మికుల కడుపు కొట్టిందన్నారు. 2019 నుండి నేటి వరకు 46వేల మంది భవన నిర్మాణ కార్మికులు సహజ మరణం పొందిన, ప్రమాదంలో మృతి చెందిన, అంగవైకల్యం పొందిన, కార్మికుల పిల్లలకు పెళ్లిబహుమానం, కాన్పు రావలసి సంక్షేమ నిధి డబ్బులు అందలేదన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పునరుద్ధరించి అన్ని రకాల క్లైముల డబ్బులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డుకి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చి సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. అందుకే ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 30 తేదీన కడప నగరంలోని బీసీ సంక్షేమ భవన్లో రాయలసీమ జిల్లాల భవన నిర్మాణ కార్మికుల ప్రాంతీయ సదస్సుని నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈసదస్సును విజయవంతం చేయాలని, కర్నూలు జిల్లా నుండి భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.

సీఐ సతీష్ కుమార్‌ను హత్య చేయడం బాధాకరం

విశాలాంధ్ర-పత్తికొండ: సీఐ సతీష్ కుమార్‌ను హత్య చేయడం బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. శనివారం పత్తికొండలో సీఐ సతీష్ కుమార్ మృతదేహాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా సమితి సభ్యులు బి.సురేంద్ర కుమార్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ పరకామణి హుండీ లెక్కింపులో అక్రమాలను వెలికి తీసిన నిజాయితీ గల అధికారి సిఐ సతీష్ కుమార్‌ను అక్రమార్కులు రైలు నుండి కిందకు తోసి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించడం బాధాకరమన్నారు. సీఐ సతీష్ హత్యపై సిబిఐచే విచారణ చేపట్టాలని, ఆయన పిల్లల చదువులను ప్రభుత్వమే చదివించి ఉద్యోగాలు ఇవ్వాలని, కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐ సతీష్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎస్టీపీను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర – కర్నూలు సీటీ : నగరంలోని జమ్మిచెట్టు ప్రాంతంలో ఉన్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. జమ్మిచెట్టు వద్దనున్న 10 ఎంఎల్‌డి ఎస్టిపి పనులను శనివారం కమిషనర్ పరిశీలించారు. పనుల పురోగతి, హంద్రీ నది నీటి ప్రవాహం పెరిగే సందర్భాల్లో తీసుకుంటున్న జాగ్రత్తలు వంటి అంశాలపై ఆయన విచారణ జరిపారు. కొత్తగా అడ్మినిస్ట్రేషన్ భవనం నిర్మాణాన్ని చేపట్టాలని, జూన్‌లోగా అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ రాంమోహన్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివప్రసాద్, డిఈఈ గంగాధర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర – మంత్రాలయం: మండల వార్షిక కౌన్సిల్ సమావేశం వీరేష్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బి.చిన్న తిమ్మన్న, ప్రధాన కార్యదర్శిగా జె.వీరేష్, ఆర్థిక కార్యదర్శిగా కె.శీలప్ప, మహిళ కన్వీనర్‌గా కృష్ణవేణి, కన్వీనర్‌గా ప్రభాకర్, గౌరవ అధ్యక్షుడిగా యు.వీరేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ఎస్.బసవరాజు, వి.నాగరాజు, ఇ.రామచంద్ర, కె.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.శ్రీనివాసులు, ప్రభాకర్, పి.సోమేష్, శాంత, కార్యదర్శులుగా ఎ.రామకృష్ణ, ఎం.హనుమంతు, సి.యు.ఆనంద్, కుమారి శ్వేత, ఆర్థిక కమిటీ సభ్యులుగా కే.కృష్ణ, లలితమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, బోధనకు అడ్డంకిగా ఉన్న బోధనేతర పనులను తొలగించాలని, పిఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని, పెండింగ్ బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆలూరు టీడీపీ టౌన్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర –ఆలూరు: నియోజకవర్గంలో టీడీపీ పార్టీ శక్తి మరింత పటిష్టం అవుతోంది. శనివారం జరిగిన సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆలూరు టౌన్ టిడిపి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించిన అనంతరం పార్టీ అంతర్గత చర్చలు జరిపి కిట్టు ను ఆలూరు టౌన్ టిడిపి అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు వైకుంఠం జ్యోతి ప్రకటించారు. అధ్యక్షుడితో పాటు మరో తొమ్మిది మంది సభ్యులను కూడా టౌన్ కమిటీలో ఎన్నుకుని బాధ్యతలు అప్పగించారు. అనంతరం వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, శక్తివంతమైన నాయకత్వాన్ని తయారు చేయడానికి ఈ కొత్త కమిటీ కీలకంగా మారనుందని ఆమె అభిప్రాయపడ్డారు. అరికెర ఆంజనేయ, నెట్టప్ప, వెంకన్న, ముద్దు రంగ, అగ్రహారం దుర్గప్ప, వాల్మీకి గోపాల్ నాయుడు, పెయింట్ గోవిందు, నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో హాజరై కొత్త కమిటీకి అభినందనలు తెలిపారు.

విద్యుత్ శాఖలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర – బళ్లారి చౌరస్తా: స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలో భాగంగా మూడవ శనివారం విద్యుత్ శాఖలో సామూహిక, వ్యక్తిగత పరిశుభ్రత అనే అంశంపై ఆ శాఖ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేసి విద్యుత్ శాఖ లోని అన్ని ఆవరణాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందనారు. ఈ వారము సామూహిక, వ్యక్తిగత పరిశుభ్రత అనే థీమ్‌తో ఉద్యోగస్తులు, అధికారులు ఈ నిబంధనను పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో విద్యుత్ శాఖను భాగస్వామ్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జె.చిన్న రాఘవులు, కన్‌స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర రావు, సర్కిల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత కృషి చేయాలి



విశాలాంధ్ర – నందవరం: ప్రభుత్వ పాఠశాల్లో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ జిల్లా విద్యాశాఖధికారి శ్యాముల్ పాల్ అన్నారు. శనివారం మండలంలోని జడ్పి హై స్కూల్, కెజిబివిలను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి, విద్యార్థులను భోజనం ఏలా వుంటుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. 10లో విద్యార్థులకు 100రోజుల ప్రణాళికను అమలు చేసి ఉత్తీర్ణత శాతం పెంచాలని, కలెక్టర్ ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి, వెనకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తీర్ణత శాతం పెంచేలా కృషి చేయాలన్నారు.
కస్తూర్బా గాంధీ విద్యాలయంపై ప్రత్యేక దృష్టి : కస్తూర్బా గాంధీ విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పదో తరగతిలో కచ్చితంగా 100శాతం ఉత్తీర్ణ సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థినిలను సిద్ధం చేయాలన్నారు. విద్యాలయంలో విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందుల్లో లేకుండా చూసుకోవాలన్నారు. రెయినబో పాఠశాలను తనిఖీ చేసి, పాఠశాలపై వెళ్లిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని, లేకపోతే పాఠశాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శేఖరప్ప, బసవరాజు, ఎల్లప్ప, నరసన్న, వీరుపాక్షి, వెంకటేశ్వర్లు, మద్దయ్య, రాజశేఖర్, ధర్మన్న, రామకృష్ణ, పరమేష్, లక్ష్మి కళ కేశవయ్య, రాజేష్, హనుమంతరావు, రాజు, సాగర్, ఉశ్నేని, కోటేశ్వరాచారి, ఉమాపతి, సూరజ్, రాఘవేంద్ర, శాంతల పాల్గోన్నారు.

మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించు కోవడం, వారి ఆశయాలను నేటి తరానికి చేర వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యా లయం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. దర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా, అలూరి సీతారామరాజు, గామ్ గంటందొర, కుడుముల పెద్ద బయన్న, హను మంతప్ప, బోసంగి పండు పడాల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గాంమల్లు దొర తదితర గిరిజన నేతల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వ లనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1875 నవంబర్ 15న రాంచీ సమీపంలోని ఉలిహట్ గ్రామంలో జన్మించిన భగవాన్ బిర్సా ముండా బ్రిటిషర్లు అన్యా యంగా విధించినపన్నుల రద్దు కోసం గిరిజనులను ఏకం చేసి అపూర్వమైన విప్లవ పోరాటం నడిపార న్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే ఆయన చేసిన పోరాటం నేటికీ కోటానుకోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. స్వార్థం లేకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను మనం అనుసరించాలన్నారు. వివాదాలు, కక్షలు, సామాజిక విభేదాలు నుండి బయటపడాలంటే విద్యే మార్గం. చదువుతోనే ప్రాంతం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. యువత చదువుతో ఎదగాలని, సమా జానికి ఉపయోగకరంగా మారాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ వెంకట నారాయ ణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు కైలాష్ నాయక్, యోగేష్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు చంద్రప్ప, ఎరుకల పోరాట సమితి సభ్యులు ఎరుకల రాజు, ఎస్టిఎఫ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ రాము నాయక్, మద్దిలేటి, అడ్వకేట్ బాలస్వామి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం వెడల్పు 40 అడుగులకు పెంచాలి : సీపీఐ

విశాలాంధ్ర – సి.బెళగల్: మండల కేంద్రంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం వెడల్పు 40 అడుగులకు పెంచాలని సీపీఐ నాయకులు కోరారు. శనివారం మండల సమితి ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనుల దగ్గర ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్ర మాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రాజు, జిల్లా సమితి సభ్యుడు శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ ప్రధాన రహదారి లేక మండల ప్రజలు గత అనేక సంవత్సరాలనుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో అనేకసార్లు ఆందోళన నిర్వహించిన ఫలితంగా రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అందులో భాగంగానే రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణం కేవలం 20 అడుగులు వెడల్పు మాత్రమే నిర్మాణం చేపడుతున్నారని దీనివలన సమస్య పరిష్కారం కాకపోగా ఇంకా సమస్య పెరిగే అవకాశం ఉందని, సీపీఐ నాయకులు ఆర్ అండ్ బీ అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మల్లిఖార్జున, నాయకులు నల్లన్న, పక్కిరన్న, చిన్న నాగన్న, రాముడు, పెద్ద నాగన్న, గోవిందు, మండల ప్రజలు పాల్గొన్నారు.

చిన్నకడబూరు టీడీపీ గ్రామ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామ కమిటీని శనివారం మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడిపి గ్రామ అధ్యక్షులుగా కల్లు లక్ష్మన్న, ఉపాధ్యక్షులుగా కోడిగుడ్ల లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శిగా గౌళ్ల హనుమంతరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నాగయ్యగారి నాగరాజు, కంపాటి రామాంజనేయులు, గూని ఈరన్న, కార్యదర్శులుగా గోనుమాను నల్లారెడ్డి, కోసిగి చిన్న భీమారెడ్డి, గుంద్రాయి లక్ష్మన్న, కోశాధికారిగా శివప్పను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే గ్రామ తెలుగు యువత అధ్యక్షులుగా కోడిగుడ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కల్లు హనుమయ్య, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులుగా గోనుమాను సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కోసిగి ముద్ద రంగప్ప, గ్రామ ఐ టీడీపీ అధ్యక్షులుగా వీర మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్, గ్రామ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా గోనుమాను లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కలుగొట్ల లక్ష్మీ, గ్రామ తెలుగు రైతు అధ్యక్షులుగా పెద్ద భీమారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంపాటి లక్ష్మన్నలను ఎన్నికయ్యారు. అనంతరం వారిచేత మంత్రాలయం సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో టీడీపీకి పూర్వ వైభవం తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి గోనుమాను నరసన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఐ సతీష్ కుమార్ హత్యపై సీబీఐ విచారణ జరపాలి

విశాలాంధ్ర – కర్నూలు: సీఐ సతీష్ కుమార్ మృతి హత్యేనని, దానిని అనుమానాస్పద మరణంగా చూపించే ప్రయత్నాలు ప్రజలను మరింత ఆవేదనకు గురి చేస్తున్నాయని శాలివాహన సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. పుల్లయ్య, జిల్లా నాయకులు కె. సోమేషు, గూడెం పాడు శ్రీనివాసులు, కేసి నాగన్న, మధు, నాగేశ్వరరావు, బజారప్ప, లక్ష్మన్న తదితరులు శనివారం సంఘం కార్యాలయంలో మాట్లాడారు. సీఐ సతీష్ ఒక పోలీస్ అధికారి, సాధారణ పౌరుడు కాదని, ఇలా ఒక ఉన్నతాధికారిని రక్షించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడం రాష్ట్ర పోలీసుల్లో కూడా అభద్రతా భావాన్ని పెంచుతోందని వారు పేర్కొన్నారు. ఒక కేసులో సాక్షిగా ఉన్న సతీష్‌కు తగిన భద్రత కల్పించకుండా నిర్లక్ష్యం చూపడం హత్యకు దారితీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సతీష్ కుమార్ హత్య కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని, అసలు నిందితులను బయటకు తీయడమే కాకుండా కఠినమైన శిక్షలు విధించాలనే వారు డిమాండ్ చేశారు. సతీష్ కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

సీజనల్ హాస్టల్ పత్రిక ప్రకటనకు మాత్రమేనా

విశాలాంధ్ర – మంత్రాలయం: సీజనల్ హాస్టల్ పత్రిక ప్రకటనకే మాత్రమే పరిమితమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ అన్నారు. అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి మండలానికి 16 సీజనల్ హాస్టల్ ప్రారంభించాలని, ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు మండలంలో గాని గ్రామాలలో గాని ఒక్కటి కూడా సీజనల్ హాస్టల్ ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే 24 గ్రామాలలో విద్యార్థులు చదువులు వదిలేసి తల్లిదండ్రులతో కలిసి వలసలు వెళ్లిపోయారు. మండల స్థాయి అధికారులు వలసలు నివారించడంలో పూర్తిగా విఫలం చెందారు, గ్రామాలలో ఉన్న పాఠశాలలో రోజురోజు విద్యార్థుల హాజరు శాతం పూర్తిగా తగ్గిపోయిందన్నారు.

పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర – చిప్పగిరి : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డిని చిప్పగిరి జిల్లా పరిషత్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొక్క నాగరాజు కలిసి విన్నవించారు. శనివారం ధర్మవరం సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు కొక్క నాగరాజు తెలిపారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర –పత్తికొండ: మండలం లోని పెద్దహుల్తి గ్రామంలో విలువైన స్థలాన్ని ఆక్రమించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు శనివారం ఆర్డీవో భరత్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జూటూరు రెవిన్యూ పరిధిలోని పెద్దహుల్తిలో సర్వేనెంబర్ 130/2లో విలువైన స్థలానికి మాన్యువల్‌గా పట్టాలు సృష్టించుకొని అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెద్దహుల్తి గ్రామ స్తులు దాసరి పులికొండ, బోయ కారుమంచి, పూజారి లింగమూర్తి, అశోక్, రంగన్న, బాలు పాల్గొన్నారు.

సీఐ సతీష్ కుమార్‌కు ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర-పత్తికొండ: సీఐ సతీష్ కుమార్‌కు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సంతాపం తెలిపారు. శనివారం పత్తికొండలోని సీఐ సతీష్ కుమార్ స్వగృహంలో ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఐ సతీష్ కుమార్ ఓ సాధారణ కుటుంబంలో జన్మించి, ఉన్నతమైన ఉద్యోగం సంపాదించి నిజాయితీ అధికారిగా పేరు సంపాదించారని, టీటీడీ పరకామణి హుండీ లెక్కింపులో చోరీ కేసును చేదించిన సిఐ ను, అత్యంత దారుణంగా హత్య చేయడం బాధాకరమన్నారు. సీఐ సతీష్ హత్య వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. హత్యకు పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. సీఐ సతీష్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు తుగ్గలి నాగేంద్ర, మండల కన్వీనర్ కడవల సుధాకర్, తిమ్మయ్య చౌదరి ఉన్నారు.

ఆదోనిపై కపట ప్రేమ

విశాలాంధ్ర – ఆదోని రూరల్: ఆదోని డివిజన్ కేంద్రానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. వ్యాపార సముదాయాలకు నాటి నుంచి నేటి వరకు కేంద్రబిందువుగా పురుడు పోసుకుంది. బ్రిటిష్ కాలం నాటి మున్సిపాలిటీ ఆదోని డివిజన్ కేంద్రాన్ని జిల్లా ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంతాలకు 13 జిల్లాలతో విభజన జరిగింది. పరిపాలన సౌలభ్యం కోసం గత వైసీపీ ప్రభుత్వంలో పార్లమెంటు స్థానాలను జిల్లా కేంద్రాలుగా ప్రకటన చేసి మంత్రివర్గ సంఘంలో తీర్మానం చేయడం జరిగింది. 13 జిల్లాలో ఉన్న ఆంధ్రప్రదేశ్లో 26 జిల్లాలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోని డివిజన్ కేంద్రాన్ని వైసిపి ప్రభుత్వంలోనే జిల్లా కేంద్రంగా ఏర్పడుతుందని ఆదోని డివిజన్ కేంద్రంలో ఉన్న ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ ఐదు నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసినప్పటికీ ఆశలు అడియాశలు అయ్యాయి. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న జిల్లా కేంద్రాన్ని విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకొని పరిపాలన సౌలభ్యాన్ని మెరుగుపరిచెందుకు మరి కొన్నింటిని జిల్లాలుగా ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.రాష్ట్రంలో ఆయా నియోజకవర్గ కేంద్రాల ప్రజల సమస్యలను, డిమాండ్స్ వింటూ నివేదికలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని ఎన్డీఏ కుటమి ప్రభుత్వం కోరింది.

జిల్లా ఏర్పాటుపై నేతల మౌనం: ఉమ్మడి ఆదోని డివిజన్ కేంద్రాన్ని ఐదు నియోజకవర్గాలు కలుపుకొని జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా అధికార,ప్రతిపక్ష పార్టీల నేతలు గొంతుక వినిపించడంలో అలసత్వం వహిస్తున్నారు. ఆదోని నియోజకవర్గం లోని వైసీపీ పార్టీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ, రజక కార్పొరేషన్ చైర్మన్, కురువ కార్పొరేషన్ చైర్మన్, జడ్పిటిసి, ఎంపీపీ, మునిసిపల్ చైర్ పర్సన్ ఎందరో మహనీయులు ఉన్నప్పటికీ జిల్లా ఏర్పాటు చేయాలని కనీసం నోటు వాక్యం చెప్పిన దాఖలాలు ఇప్పటిదాకా చూడలేదు.ఆదోని నియోజకవర్గ కేంద్రం జిల్లా ఏర్పాటు అయితే రాజకీయ పార్టీల నాయకులకు ఏమైనా నష్టం సమకూర్తుందా.. అయితే ఎందుకు ఆదోని జిల్లా కావాలని నోరు విప్పడం లేదు. ప్రస్తుతం రాజకీయ నేతలు వల్లనే ఆదోని నియోజకవర్గం వెనుకబాటు తనానికి గురవడం జరిగిందని ప్రముఖ విద్యావంతులు పండితులు మేధావులు చర్చించుకుంటున్నారు. ఇలాంటి ద్రోహులకు భవిష్యత్తులో గుణపాఠం చెప్పాలని బహిరంగంగా రచ్చకట్ట ప్రదేశాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

జిల్లా అయితేనే అభివృద్ధికి సాధ్యం: ఆదోని నియోజకవర్గం జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకుంటే చుట్టుపక్కల ఉన్న పొలాలు,ప్లాట్లు వంటి వివిధ రకాల రెవెన్యూ పెరుగుతుంది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అన్ని రకాల వ్యవస్థల ఉండడంతో పరిపాలనపరంగా మంచి సేవలు అందించేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉంటాయి. ప్రజలకు చేరువలో సుపరిపాలన అందించేందుకు పాలక పక్షాలకు సులభతరం అవుతుంది.

కర్నూలు జిల్లాకు సుదీర్ఘ ప్రయాణం : ప్రస్తుతం ఉన్న కర్నూలు జిల్లాకు అవసరాల నిత్యం వెళ్లాలంటే ఒక్కరోజు సమయం గడిచిపోతుంది. ఆదోని డివిజన్ కేంద్రం నుంచి కర్నూలు జిల్లా కేంద్రానికి దాదాపు 100 కిలోమీటర్లు, ఆలూరు నియోజకవర్గం హాలహర్వి,హొళగుంద మండల కేంద్రాల నుంచి దాదాపు 140-150 కిలోమీటర్ల దూరం ఉంది. అంటే దాదాపు కర్నూలు జిల్లా కేంద్రానికి పోయి రావాలంటే 10 గంటల పాటు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

మెరుగైన వ్యవస్థలు ఆదోనిలో నెలకొల్పడం: జిల్లా కేంద్రం ఏర్పాటు అయితే మెరుగైన వైద్యశాలలు, మెరుగైన విద్యాలయాలు ప్రసిద్ధి కాంచిన వివిధ రకాల వ్యాపార సముదాయాలు నెలకొల్పి వేలాది మంది ఉపాధి కల్పించేటటువంటి రంగాలు బలోపేతానికి ఆస్కారం సంపూర్ణంగా ఉంటుంది. ప్రస్తుతం ఆదోని డివిజన్ కేంద్రంలోని ఐదు నియోజకవర్గాలలో నిరక్షరాస్యత శాతం అధికంగా ఉంది. అదే జిల్లా ఏర్పాటు అయితే అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు సంపూర్ణంగా ఉంటుంది.మెరుగైన వైద్యశాలలు లేనందున మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను రెఫర్ కర్నూలు అనగానే మార్గమధ్యలోనే ప్రాణాలు పోతున్న సంఘటనలు రాజకీయ నేతలకు తెలియజేయారాదా అంటూ రాజకీయ పార్టీల నేతల తీరు పట్ల ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఆదర్శ పాఠశాలలో డిఇఓ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - కోడుమూరు: స్థానిక ఆదర్శ పాఠశాలను కర్నూలు జిల్లా విద్యాధికారి శ్యాముల్ పాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఉదయం కర్నూలు నుంచి కోస్గి మండలం వెళుతున్న ఆయన మార్గమధ్యంలో కోడుమూరు-కర్నూలు రోడ్డున పట్టణ శివారులోని ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించి,ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పాఠశాలకు చేరుకున్న డీఈవో సమయానికి ముందే అసెంబ్లీ ఏర్పాటు చేయాలని మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ మాదన్నకు సూచించారు.అసెంబ్లీలో డిఇఓ, విద్యార్థులతో కలిసి ప్రేయర్‌లో పాల్గొన్నారు.అనంతరం పాఠశాల శుభ్రత,బోధన,అభ్యసన వంటి కార్యకలాపాలు,స్వచ్ఛ భారత్ క్లస్టర్ మీటింగ్ అమలు పరిస్థితులను పరిశీలించారు. కాంపౌండ్ వాల్,రోడ్డు సంబంధిత సమస్యలను తెలుసుకున్న డిఇఓ,మోడల్ స్కూల్ రోడ్డుకు సంబంధించిన నిర్మాణ పనులపై స్థానిక ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో ఫోన్లో మాట్లాడారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే,ఎంపీ ఫండ్స్ ద్వారా రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనిఖీ సమయంలో పద తరగతి, ఇంటర్ విద్యార్థులతో డిఈఓ శ్యాముల్ పాల్ మాట్లాడుతూ కష్టపడి చదివే విద్యార్థులు ఎప్పుడూ ఉన్నత శిఖరాలను చేరతారన్నారు. స్టడీ అవర్స్‌ను సద్వినియోగం చేసుకుని, మంచి లక్ష్యంతో చదివితే భవిష్యత్తులో ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంద న్నారు. ఉపాధ్యాయురాలు వాసవి దత్త విద్యార్థులు తయారు చేసిన బొకేలను విద్యార్థులతో కలిసి డిఇఓకి అందజేయగా, ఆయన ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. అక్కడే ఉన్న ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ విద్యార్థుల సురక్షిత ప్రయాణంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత కుమార్, హేమలత, దాదా ఖాలాదర్, సిబ్బంది అమరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన సమాజం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం

విశాలాంధ్ర - ఓర్వకల్లు: పరిశుభ్రమైన సమాజం, ఆరోగ్యవంతమైన సమాజానికి దారితీస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ పంచాయతీలో వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత అనే థీమ్‌తో నిర్వహించిన ర్యాలీ లో కలెక్టర్ పాల్గొని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత అనే థీమ్‌తో కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి, ప్లాస్టిక్ వాడకం ఎలా తగ్గించాలి, నీటిని, నీటి వనరులను ఎలా వాడుకోవాలి, నీటి వనరులను ఎంత పరిశుభ్రంగా ఉంచాలనే దాని మీద కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. శనివారం కార్యక్రమంలో వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత గురించి మాట్లాడు కోవడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రతను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి రోజు రెండుసార్లు స్నానం చేయాలన్నారు. వారానికి ఒకసారి గోర్లను కట్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, తహసిల్దార్ విద్యా సాగర్,ఎంపిడిఓనాగ అనసూయ డీఎల్‌డిఓ రమణ రెడ్డి, ఎఈఓ ఓంకార్ యాదవ్, సర్పంచ్ బ్రహ్మయ్య,టీడీపీ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, విజయుడు, కాజామియ్య, శంసుద్దిన్, ఖరీమ్ ఖాన్, సర్కార్, విద్యాకమిటి చైర్మన్, ఉపాధ్యా యులు, ఉపాధ్యాయునీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

ప్రైవేట్ ట్రావెల్స్ మినీ బస్సుకు జరిమానా

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: శ్రీ సాయి విష్ణు ట్రావెల్స్ మినీ బస్సుకు జరిమానా విధించినట్టు డోన్ వాహనాల అధికారి టి.క్రాంతి కుమార్ అన్నారు. శనివారం అమకతాడు టోల్ ప్లాజా సమీపంలో సాధారణ తనిఖీలో భాగంగా శ్రీ సాయి విష్ణు ట్రావెల్స్ మినీ బస్సును తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 28 టీ ఎ 3388 నెంబర్ గల 25 సీట్ల మినీ బస్సు హైదరాబాద్ నుంచి యాగంటికి వెళ్తుందన్నారు టోల్ ప్లాజా దగ్గర ఆపమనగా డ్రైవర్ ఆపకుండగా స్పీడ్‌గా వెళ్ళాడు బస్సును వెంబడించి క్రాస్ చేసి ఆపివేయడం జరిగిందన్నారు. బస్సుకు సంబంధించిన పేపర్లను పరిశీలించగా ఫిట్నెస్ లేదన్నారు. డ్రైవర్ కు హెవీ లైసెన్స్ కూడా లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ సంబంధించిన రోడ్ టాక్స్ కట్టకుండా వాహనాన్ని తిప్పుతున్నారన్నారు. దీంతో 86,200 జరిమానా విధించి డోన్ ఆర్టీసీ బస్టాండ్ కు తరలించమన్నారు. వాహనదారులు తప్పకుండా బస్సుకు సంబంధించిన అన్ని ఆధారాలు ఉండాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కాలం చెల్లిన వాహనాలను రోడ్డుపైన తిరిగితే కేసు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

అలరించిన జబర్దస్త్ టీం కళాకారుల పాటలు

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద సిద్దేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో శనివారం టిడిపి యువ నాయకుడు తోక వెంకటేష్ కుమార్తె తోక అంజలి, ఎల్లార్తి సాగర్ తో వివాహం జరిగింది. వివాహ వేడుకల్లో హైదరాబాదు నుండి జబర్దస్త్ టీం కళాకారులు సినిమా పాటలు, మిమిక్రీలు, డాన్సులు చేస్తూ వివాహ వేడుకలకు హాజరైన బంధుమిత్రులకు, ప్రజలకు, రాజకీయ పార్టీ నాయకులకురంజింపు చేశారు. జబర్దస్త్ టీం లీడర్ శాంత కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇతర సినిమా నటుల స్వరాలతో మాట్లాడారు. ఎన్నో హాస్య భరిత సన్నివేశాలతో నటించడంతో ప్రజలు కడుపుబ్బనవ్వారు. జబర్దస్త్ టీం లను టిడిపి యువ నాయకుడు తోక వెంకటేష్ పోలీస్ బందోబస్తు స్వాగతించారు. జబర్దస్త్ టీం కళాకారులతో అభిమానులు ద్వారా సెల్ఫీ తీసుకున్నారు. వివాహ వేడుక కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు రాజా పంపన గౌడ, చిన్న హట శేషగిరి, సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, గజ్జిహళ్లి సిద్ధప్ప, ఇతర రాజకీయ పార్టీ నాయకులు బంధుమిత్రులు వధూవరులను ఆశీర్వదించారు.

ప్రభుత్వ పథకాలకు విశిష్ట సంఖ్య తప్పనిసరి

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారము తహసీల్దార్ పద్మావతి మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని 8150 మంది రైతులకు విశిష్ట సంఖ్య జారీ చేశామన్నారు. అన్నదాతలకు వ్యవసాయ సేవలను సులభతరం చేసి, మరింత సులభతరంగా అందించేందుకు ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసని అన్నారు.

మాదక ద్రవ్యలపై అవగాహన

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని పాత ఓల్డ్ బ్రిడ్జి సమీపంలో ఉన్న గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని రెండవ రోజు గ్రంథాలయ అధికారి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాషా నర్సింగ్ హోమ్ వైద్యులు డా.కిరణ్, డా.రేష్మ పాల్గొని మాట్లాడారు. పిల్లలు మాదకద్రవ్యాలకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, వాటి వల్ల ఏమాత్రం ఉపయోగం లేదని కుటుంబాలకే నష్టం వాటిల్లుతుందన్నారు. మోదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. యుక్త వయసులో ఎవరైతే క్రమశిక్షణతో మెలుగుతారో భవిష్యత్తులో అటువంటి వారు ప్రయోజకులవుతారని వర్ణించారు. గ్రంథాలయంలో లభించే మంచి పుస్తకాలు డైలీ న్యూస్ పేపర్స్ చదివే జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులుగా వచ్చిన వైద్యులకు పూలమాలతో సన్మానం చేశారు. విద్యార్థులు, గ్రంథాల సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాలు వసతులపై ఆరా

విశాలాంధ్ర - బనగానపల్లె: పదో తరగతి పరీక్ష కేంద్రాల వసతులపై జిల్లా అసిస్టెంట్ ఎగ్జామ్ అధికారి రఘురాం రెడ్డి పరిశీలించారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎస్వీ చైతన్య పాఠశాల, శ్రీ ధాత్రి పాఠశాల, మండలంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. వచ్చే సంవత్సరం మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షల కోసం పాఠశాలలో వసతులు, సౌకర్యాలపై పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా అధికారి రఘురామిరెడ్డి మాట్లాడుతూ వందశాతం ఉత్తీర్ణత సాధించేలా వంద రోజుల ఈ ప్రణాళిక డిసెంబర్ నెలలో ప్రారంభమవుతుంది. డిసెంబర్ 10 లోపు సిలబస్ పూర్తి చేసి రివిజన్ టెస్టులకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పీ స్వరూప, ఎం.శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్ రావు, పాఠశాలలోని ఉపాధ్యాయులు సిఆర్ఎంటి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలోని గుంతకంటి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జె.రామచంద్రుడు, గ్రంథాలయాధికారి అశోక్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. గ్రంథాలయం, పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాధాన్యం, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. చరిత్ర పరిజ్ఞానం ద్వారా విజ్ఞాన విస్తరణ వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. పుస్తకాల పఠన అలవాటు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు రత్ననాయక్, వీరప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు కిషోర్, నాన్-టీచింగ్ సిబ్బంది గాజుల కృష్ణమోహన్, లైబ్రరీ అసిస్టెంట్ దండు కుమార్ నాయుడు పాల్గొన్నారు.

హనుమంతుడికి ఘనంగా కార్తీక మాస పూజలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: ఉయ్యాలవాడ మండలంలోని ఆర్ జమ్మలదీన్నె మెట్ట వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామికి కార్తీక మాసం బహుళ ఏకాదశి శనివారం కావడంతో గ్రామంలోని భక్తాదులు వచ్చి పూజలు జరిపించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కీర్తి లక్ష్మణ స్వామి మాట్లాడుతూ కార్తీక మాసం ఏకాదశి శనివారం రోజున స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి ఆకు పూజ పంచామృతాభిషేకం కుంకుమార్చన నవగ్రహ పూజలు చేసి. అనంతరం వచ్చిన భక్తులకు వడపప్పు పానకం పందేరం అందించామని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు భక్తులు పాల్గొన్నారు.

రాజకీయ నైతిక విలువల్లేని నాగరాజ్ గౌడ్

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాజకీయ నైతిక విలువలు అంటే ఏమిటో తెలియని బీజేపీ నేత నాగరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీని విమర్శించే వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు దిలీప్ దొక విమర్శించారు. శనివారం సప్తగిరి లాడ్జిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీసం వార్డ్ మెంబర్ గా సైతం గెలవలేని తనకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులపై మాట్లాడే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. దుర్వినియోగనికి పాల్పడుతూ లారీ ఓనర్లను, మహిళా ఉపాధ్యాయులను, అధికారులను వేధించిన సందర్భాల్లో ఉన్నాయని, అధికారం శాశ్వతం కాదని, నాగరాజ్ గౌడ్ గుర్తించుకోవాలంటూ ఘాటుగా విమర్శించారు. ఎన్నటికీ ఆదోని నియోజకవర్గంలో గెలవలేని బిజెపికి ఎమ్మెల్యేగా గెలిచారంటే మీలాంటి సమస్కారం తెలియని బిజెపి నాయకులకు అధికారం వరించిందని విమర్శించారు. పట్టణ అధ్యక్షుడు సాయి నాథ్ మాట్లాడుతూ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు బిజెపి నాయకుడు నాగరాజుగౌడ్ వ్యవహార శైలి పట్ల హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేసుకోవాల న్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, యువజన అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్, ఎస్సీ సెల్ నాయకులు మాణిక్యరాజు పాల్గొన్నారు.

మంచి పోషకాహారాన్ని అందించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా మంచి పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సిడిపిఓలను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సిడిపిఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన కర్నూలు జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి, పిల్లలకు మంచి పోషకాహారాన్ని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉదయం 9 గంటలకి అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని, కేంద్రాలకు పిల్లలందరూ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు పోషకాహారం లోపం లేకుండా, ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు ఉండేలా మంచి పోషకాహారాన్ని అందించాలన్నారు. మద్దికెర, హొళహర్వి, మంత్రాలయం మండలాలలో పిల్లలు వయసుకు తగ్గ బరువు అంశంలో వెనుకబడి ఉన్నారని, కృష్ణగిరి, కల్లూరు, హొళహర్వి మండలాల్లో ఎత్తుకు తగ్గ బరువు అంశంలో వెనుకబడి పఉన్నారని, ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ అంశంలో మద్దికెర, ఆలూరు, కర్నూలు అర్బన్ మండలాలు వెనుకబడి ఉన్నాయని, ఈ అంశాల్లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఆయా మండలాలకు సంబంధించిన సిడిపిఓలను ఆదేశించారు. ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు అంశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి, రెండు నెలల లోపు పిల్లలందరూ సరైన విధంగా ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపివోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పార పట్టిన కృష్ణమ్మ.. స్వచ్ఛత వైపు గ్రామాల పయనం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం తన ప్రధాన లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టిడిపి మాజీ ఇంచార్జి గుడిసె ఆది కృష్ణమ్మ వెల్లడించారు. స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కుప్పగల్లు గ్రామంలో ఆమె పర్యటించారు.ముందుగా తిమ్మప్ప స్వామి దర్శనం అనంతరం మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కళ్యాణమండపం నిర్మాణాన్ని కృష్ణమ్మ పరిశీలించారు. గ్రామానికి అత్యంత అవసరమైన నిర్మాణం, త్వరలోనే ఎంపీ బస్తీపాటి నాగరాజుతో మాట్లాడి నిధుల సమీకరణకు చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం వచ్చేలా పాటుపడతానని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ మురళి, మాజీ సర్పంచ్ కపటి మాధవ్, సాదిక్ వలి, వీఎం గోపాల్, బెస్త ఓంకార్, రాజశేఖర్ బసవరాజ్ లక్ష్మీనారాయణ నాగరాజ్ భాస్కర్ అశోక్ బైచిగేరి రాజు గనేకల్ మల్లయ్య, టీడీపీ యువనాయకులు మేకడోణ హనుమంతు, సూరి, తిక్క స్వామి, అంజి, రమేష్, లక్ష్మన్న, వెంకటేష్, రవి, తిరుమల, సురేష్‌పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : కాంగ్రెస్

విశాలాంధ్ర-గోనెగండ్ల: అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాశీంవలి, గోనెగండ్ల మండల కన్వీనర్ ముల్లా కాశీంవలి అన్నారు.శనివారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఖాసిం వలి, మండల కన్వీనర్ ముల్లా కాశీంవలి, మాట్లాడుతూ గత రెండు మాసాలు నుంచి భారీ వర్షాలు కారణంగా పంటల దెబ్బతిన్నాయి.నష్టపోయన రైతులను ఆదుకోవాలని కోరారు.తహశీల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ రామయ్యకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు.

గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు: గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి ఖాసిం వలి సందర్శించారు. 30పడకల ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని తగ్గించి గత ప్రభుత్వం 10పడకలు చేసింది.దింతో వైద్య సదుపాయం తగ్గింది.స్థానిక డాక్టర్ రాధను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆసుపత్రి స్థాయిని పెంచాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

ఘనంగా జన్ జాతీయ గౌరవ్ దివాస్

విశాలాంధ్ర - చాగలమర్రి : గిరిజన నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబర్ 15న దేశమంతా జన్ జాతీయ గౌరవ్ దివస్‌ను జరుపుకుంటున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో జన్ జాతీయ గౌరవ్ దివాస్‌ను శనివారం ఘనంగా జరిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మునుపటి విధానాలకు భిన్నంగా గిరిజన వర్గాల అభ్యున్నతికి పాటుపడటం జరుగుతుందన్నారు. అనంతరం చెంచుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము పాత గృహాలలో నివాసముంటున్నామని, అవి వర్షాలు పడినప్పుడు కారుతున్నాయని చెంచులు తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకరాగా ఈ సమస్యను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్ళి గృహాలు మంజూరయ్యేలా కృషి చేస్తామని అధికారులు హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాహీర్‌హుసేన్, ఏఓ రాజేంద్ర ప్రసాద్, ఈఓతారకేశ్వరి, హౌసింగ్ ఏఈ నవీన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఏపిఎం నాగమ్మ, ఎంసీఓ రాజ్‌కుమార్, ఐటీడీఏ సిసి వెంకటరమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, చెంచులు పాల్గొన్నారు.

శాంతిరామ్‌లో మెదడుకు పిన్ హోల్ సర్జరీ

విశాలాంధ్ర - పాణ్యం : శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెదడుకు అత్యధికమైన శాస్త్ర చికిత్స ద్వారా పిన్ హోల్ సర్జరీ చేసి 63 సంవత్సరాల వ్యక్తికి నిండు ప్రాణాన్ని కాపాడిన శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు, శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యులు, అత్యంత సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను 'పిన్-హోల్' పద్ధతిలో, అంటే కోత. కుట్టు, మచ్చ లేకుండా నిర్వహించి, ఒక 63 ఏళ్ల వ్యక్తికి ప్రాణ దానం చేశారు.వివరాల్లోకి వెళితే, 63 సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి, బ్రెయిన్ అన్యూరిజం కారణంగా తీవ్రమైన రక్తస్రావంతో, ప్రాణాపాయ స్థితిలో శాంతిరామ్ హాస్పిటల్ ఎమర్జెన్సీకి వచ్చారు. ఇలాంటి కేసులలో ప్రతి నిమిషం అమూల్యమైనది. వెంటనే శాంతిరాం హాస్పిటల్ డాక్టర్లు స్పందించిన హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ గోడా, న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివరామరెడ్డి, నేతృత్వంలోని బృందం, పరిస్థితిని సమీక్షించింది. సాధారణంగా ఇలాంటి సందర్భాలలో, ఓపెన్ బ్రెయిన్ సర్జరీ (పుర్రెను తెరిచి) చేస్తారు, ఇది అత్యంత క్లిష్టమైనది మరియు రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ, శాంతిరామ్ వైద్య బృందం అత్యాధునిక 'ఎండోవాస్క్యులర్ కాయిల్ ఎంబోలైజేషన్' పద్ధతిని ఎంచుకుంది.ఈ విధానంలో, ఎటువంటి కోత లేకుండా, కేవలం తొడ భాగం నుంచి రక్తనాళం ద్వారా ఒక ప్రత్యేకమైన గొట్టాన్ని (కెథెటర్) పంపి, మెదడులోని పగిలిన రక్తనాళం వద్దక చేరుస్తారు. అక్కడ'ప్లాటినం కాయిల్స్ వేసి, రక్తస్రావాన్ని తక్షణమే అదుపులోకి తెచ్చారు. రోగి కొద్ది రోజుల్లోనే పూర్తిగా కోలుకున్నారు. ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యం అందించడమే మా లక్ష్యం యాజమాన్యం ఈ అద్భుత విజయంపై శాంతిరామ్ హాస్పిటల్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిద్దె రఘురామ్, జనరల్ మేనేజర్ ఫ్రాన్సిస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మిస్టర్ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలలో మాత్రమే లభించే అత్యంత సంక్లిష్టమైన న్యూరో చికిత్సలను, ఇప్పుడు 24/7 శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తేవడం మా ఆశయం. దానికి ఈ విజయవంతమైన సర్జరీయే నిదర్శనం. అత్యుత్తమ వైద్యులు, ఆధునిక సాంకేతిక పరికరాలు తమ బలం అని వారు తెలిపారు.

స్మశాన వాటికల్లో ముళ్ళ పొదలు తొలగింపు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీలోని ఎస్సీ, క్రిస్టియన్ స్మశాన వాటికలలో శనివారం ముళ్ల పొదలు తొలగించినట్లు టిడిపి యువనేత ఎస్సీ కాలనీ బూత్ కన్వీనర్ గిత్తల రాజు పేర్కొన్నారు. స్మశాన వాటికలో దట్టంగా ముళ్ళకంప పిచ్చి మొక్కలు అలముకొని ఉండడం వల్ల దహన సంస్కారాలకు భూస్థాపిత కార్యక్రమాలకు ఆటంకంగా అసౌకర్యంగా ఉన్నాయని ఆయా కాలనీ ప్రజలు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఇఓ అశ్వని కుమార్ స్పందించి స్మశాన వాటిక లోని ముళ్లపొదలను తొలగించేందుకు ఆదేశించినట్లు రాజు తెలియజేశారు. స్మశాన వాటికలో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వర్క్ ఎస్టిమేషన్ పంపించినట్లు ఈఓ అశ్విన్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఈఓ అశ్విన్ కుమార్ చేపట్టిన పనులకు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా శ్రీకృష్ణుడు బుద్ధుని విగ్రహాల ప్రతిష్ట

విశాలాంధ్ర - ప్యాపిలి : మండలంలోని హెచ్‌ఆర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ధ్యాన మహాశక్తి క్షేత్రంలో శనివారం రాజశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేణుగోపాలస్వామి, గౌతమ బుద్ధుడి విగ్రహాలను వేదమంత్రాలు మధ్య ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్టకు హెచ్‌ఆర్ పల్లితో పాటు గుడిపాడు తదితర గ్రామాల ప్రజలు హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల సెంటర్లను తనిఖీ

విశాలాంధ్ర-పాణ్యం: వచ్చే ఏడాది మార్చిలో జరగబోయే ఎస్ఎస్సి ఎగ్జామినేషన్ ఆరు సెంటర్లను రఘురామిరెడ్డి నంద్యాల అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ మండలంలోని ఎస్ఎస్సి పరీక్షలు జరగబోయే సెంటర్లను తనిఖీ చేయడం జరిగినది. గవర్నమెంట్ హై స్కూల్ పాణ్యం 2 సెంటర్లు, విజయానికేతన్, ఏపీటీ డబ్ల్యూఆర్ఎస్ బలపనూరు, ఎంజెపిఏపిబి నెరవాడ,జిల్లా పరిషత్ హై స్కూల్ బలపనూరు ప్రతి సెంటర్ నందు త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, ఎలక్ట్రిషన్, ఫ్యాన్సు సౌకర్యాలు పరిశీలించారు. పాణ్యం మండలం నుండి 1266 మంది విద్యార్థులు 2026 మార్చిలో జరగబోయే పరీక్షలకు హాజరవుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి-2 సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - ఆలూరు : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఆలూరు, మొలగవల్లి శాఖా గ్రంథాలయాలలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. శనివారం మొలగవల్లి గ్రంథాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మహేష్ రెడ్డి విద్యార్థినిలకు పెన్నులను అందించి వారిని ప్రోత్సహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థులు, పాఠకులు ప్రతీ ఒక్కరూ గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని, పుస్తక చదువును అలవాటు చేసుకోవాలన్నారు.

రెండో రోజు గ్రంథాలయంలో పుస్తక పఠనం

విశాలాంధ్ర - సి బెళగల్ : మండల కేంద్రంలోని 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయంలో పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, పంచాయతీ డెవలప్మెంట్ అధికారి శ్యామల పాల్గొన్నారు.